# మహోగ్ర మూసీ

నగరాన్ని వణికిస్తున్న నది



ఉస్మాన్‌సాగర్ గేట్లు ఎత్తడంతో ప్రవాహం



అలుగుపోస్తున్న హుస్సేన్‌సాగర్

గండిపేట, హిమాయత్ సాగర్ వరద గోల్నాక వద్దకు చేరగా అక్కడ హుస్సేన్ సాగర్ నుంచి వచ్చే నీరు మూసీలో కలుస్తోంది.

మూసారాంబాగ్ వద్ద వంతెనపై నుంచి వరద పారుతోంది. ముందు జాగ్రత్తగా ఇక్కడా ట్రాఫిక్ నిలిపేశారు.

జంట జలాశయాల నుంచి మూసీ నదిలోకి భారీగా వరద చేరుతున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని జలమండలి ఎండీ దానకిశోర్ ఆదేశించారు. నది పరీవాహక ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు.

హిమాయత్‌సాగర్ జలాశయానికి వరద నీటిని తెచ్చే ఈసీ వాగు ఉరకలెత్తి పారుతోంది. మొయినాబాద్ మండలం వెంకటాపూర్ వద్ద ఈసీ వాగులో వరద ఉప్పొంగి ప్రవహించగా, అమ్డాపూర్ సమీపంలో పంట పొలాలను ముంచెత్తింది.

జియాగూడ, పురానాపూల్‌ల వద్ద వంద ఫీట్ల బైపాస్ రోడ్డుపైకి నీరు చేరింది. దీంతో హనుమాన్ దేవాలయం, శివాలయం నీట మునిగాయి.

**గండిపేట రిజర్వాయర్**
విడుదల: 2100 క్యూసెక్కులు
ఎత్తిన గేట్లు: 08

చాదర్‌ఘాట్ వంతెనపై ట్రాఫిక్‌ను నిలిపివేశారు.ఇక్కడ బ్రిడ్జిని తాకుతూ మూసీ ప్రవహిస్తోంది.

ఉప్పల్-నాగోల్ మధ్య ఉన్న వంతెనలపై నుంచి ప్రస్తుతం వాహనాల రాకపోకలు సాగుతున్నాయి.



నాగోలు వద్ద నదీమతల్లిది అదే ఒరవడి

**హిమాయత్ సాగర్**
విడుదల: 7700 క్యూసెక్కులు
ఎత్తిన గేట్లు: 10



నిండుకుండలా హిమాయత్‌సాగర్



పురానాపూల్ వద్ద మహోధృతంగా..




మూసారాంబాగ్ వంతెనపై పెట్టిన బారికేడ్లు

| జలాశయం | పూర్తి స్థాయి నీటిమట్టం | ప్రస్తుత నీటిమట్టం | రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం | ప్రస్తుతం నిల్వ |
|---|---|---|---|---|
| ఉస్మాన్ సాగర్(గండిపేట) | 1790.00 | 1790.00 | 3.900 | 3.900 |
| హిమాయత్‌సాగర్ | 1763.50 | 1763.50 | 2.968 | 2.968 |
| | అడుగుల్లో... | | టీఎంసీల్లో | |